తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
29 మే 2026
పేజీలు : 8
Follow :



## 'ఖని' బస్ స్టేషన్‌లో ఎన్‌టీపీసీ..

## రామగుండం వృక్షారోపణ, స్వచ్ఛతా కార్యక్రమం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
పర్యావరణ సుస్థిరత, సమాజ సంక్షేమం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ ఎన్‌టీపీసీ రామగుండం, టీజీఎస్ఆర్టీసీ సహకారంతో గురువారం గోదావరిఖని బస్ స్టేషన్‌లో వృక్షారోపణ, స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించింది.ప్రజా ప్రదేశాలలో పర్యావరణ అవగాహన, పరిశుభ్రతను ప్రోత్సహించేందుకు ఎన్‌టీపీసీ చేస్తున్న నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగులు, వాలంటీర్లు, టీజీఎస్ఆర్టీసీ ప్రతినిధులు, స్థానిక భాగస్వాములు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, పరిసరాలను పచ్చగా, పరిశుభ్రంగా మార్చడంలో తమ వంతు సహకారం అందించారు.అదే సమయంలో, బస్ స్టేషన్ ప్రాంగణంలో, చుట్టుపక్కల స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రజా ప్రదేశాలను శుభ్రపరిచి, వ్యర్థ పదార్థాలను సేకరించి, పరిశుభ్రత, పారిశుధ్యం, బాధ్యతాయుతమైన వ్యర్థాల పారవేత ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎన్‌టిపిసి అధికారులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, ప్రజా పరిశుభ్రత అనేవి సామూహిక బాధ్యతలని, ఇలాంటి కార్యక్రమాలు పరిశుభ్రమైన, పచ్చని సమాజాన్ని నిర్మించడంలో తమ సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయని నొక్కి చెప్పారు. టిజిఎస్ఆర్‌టిసి ప్రతినిధులు ఈ సమష్టి కృషిని అభినందించి, ఇలాంటి కార్యక్రమాలలో ప్రజలు నిరంతరం పాల్గొనాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి రామగుండం, టిజిఎస్ఆర్‌టిసికి చెందిన ఉద్యోగులు, స్థానిక పౌరులు, పారిశుధ్య కార్మికులు, అధికారులు చురుకుగా పాల్గొని, జట్టు స్ఫూర్తిని, సామాజిక బాధ్యతను ప్రదర్శించారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా, ఎన్‌టిపిసి రామగుండం స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ దార్శనికతకు అనుగుణంగా, సుస్థిర అభివృద్ధికి, సామాజిక భాగస్వామ్యానికి అర్థవంతంగా దోహదపడుతూనే ఉంది.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు..

- ఈద్గాలు, మసీదుల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు..
- ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు..
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి:**
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం, కరుణ,శాంతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్–ఉల్–అధా) పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈద్గాలు,మసీదుల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.ప్రార్థనల సమయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు,ట్రాఫిక్ మళ్లింపు చర్యలు అమలు చేస్తున్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు.ప్రజలంతా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ సోదరభావంతో పండుగను శాంతియుత

మిగతా 2లో



## ముస్లీం సోదరులకు దుస్తులు అందజేసిన కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి, మే 28 (జనంసాక్షి)**
బక్రీద్ పండుగ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రవాణా సేవలను అందిస్తున్న ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.పండుగ సమయంలో కూడా వరి ధాన్యం రవాణా సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తూ రైతులకు సహకరిస్తున్న డ్రైవర్ల సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన డ్రైవర్ల సేవలను అభినందిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రవాణాదారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు నిల్వలపై సీబీఐ విచారణ చేపట్టాలి..

### టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి సంస్థలో బొగ్గు నిల్వలపై యజమాన్యం చెబుతున్న తప్పుడు లెక్కలపైన సిబిఐ విచారణ జరపాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి డిమాండ్ చేశారు.గురువారం రామగుండం రీజియన్‌లోని పలు బొగ్గు గనులపైన ఉన్న బొగ్గు నిల్వలను టీబీజీకేఎస్ బృందం పరిశీలించింది. యాజమాన్యం ప్రకటించిన విధంగా బొగ్గు నిల్వలు లేవని, కోల్ డంపింగ్ యార్డ్ ఖాళీగా కనబడుతున్నాయని వెల్లడించారు. రామగుండం ఓసిపి 5వ గనిలో అత్యధికంగా బొగ్గు విలువలు ఉన్నాయని యాజమాన్యం పేర్కొన్నది. వాటిని సందర్శించడానికి మాత్రం అనుమతించలేదని,సుమారు మూడున్నర లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు, వాస్తవంగా బొగ్గు నిల్వలు 40 వేల టన్నులకు నుంచి లేవని పేర్కొన్నారు .బొగ్గు నిల్వచేసే ప్రాంతాలలో షేల్ బొగ్గు, బండలు,కాలిపోయిన బొగ్గు బూడిద మాత్రమే దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు.రామగుండం బొగ్గు నిల్వలు లేవని తమ పరిశీలనలోనూ అందిన సమాచారం ప్రకారం తెలుస్తుందని వెల్లడించారు. బొగ్గు నిలువల తనిఖీ కోసం టీబీజీకేఎస్ బృందాన్ని అనుమతించకపోవడం అంటేనే బొగ్గు నిలువలు లేవని అంగీకరించడం అని ఆయన పేర్కొన్నారు రామగుండం డివిజన్ వన్ లో బొగ్గు నిలువలు పేరుకుపోయినట్లయితే బొగ్గు రవాణా ఎందుకు తగ్గుతున్నదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రామగుండం డివిజన్ వన్ బొగ్గు ఉత్పత్తిలో సింహభాగం ఓసిపి 5వ గనిదే, అలాంటప్పుడు బొగ్గు రవాణా ఎందుకు జరగటం లేదని,ఇది అనేక అనుమానాలకు కారణమని కూడా వెల్లడించారు.ఆయన వెంట టీబీజీకేఎస్ కేంద్ర నాయకులు పోలాడి శ్రీనివాసరావు, ఆర్‌జీవన్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.



# తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

### 600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం..

### రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు: కలెక్టర్ చిత్రా మిశ్రా..

**కరీంనగర్ బ్యూరో, మే 28 (జనంసాక్షి) :**
అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు స్వీకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటి వరకు కొనుగోలు చేసి మండలాల వారీగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. కరీంనగర్ మండలంలోని పాక్స్ కరీంనగర్ కేంద్రంలో 600 క్వింటాళ్లు, గంగాధర మండలంలోని పాక్స్ గంగాధరలో 1200 క్వింటాళ్లు, లక్ష్మీదేవిపల్లిలో 400 క్వింటాళ్లు, చెర్లపల్లి (ఎన్)లో 400 క్వింటాళ్లు, ర్యాలపల్లిలో 320 క్వింటాళ్లు, కొండయ్యపల్లిలో 200 క్వింటాళ్లు, వెంకటాయిపల్లిలో 160 క్వింటాళ్లు, మంగపేటలో 120 క్వింటాళ్లు, మధురానగర్‌లో 40 క్వింటాళ్లు, నర్సింహులపల్లిలో 240 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా చొప్పదండి మండలంలోని పాక్స్ చొప్పదండి కేంద్రంలో 800 క్వింటాళ్లు, రామడుగు మండలంలోని తిర్మలాపూర్‌లో 1230 క్వింటాళ్లు, గన్నేరువరం మండలంలో 290 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు రూ. 488.52 కోట్లను ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేశామని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న నిల్వ, రవాణా, హమాలీ, ఆన్‌లైన్ నమోదు అంశాల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గన్ని బ్యాగులు, హమాలీలు, లారీల కొరత లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయ స్థాయిలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు. రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. 115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసి వేశామని పేర్కొన్నారు. మిగిలినకేంద్రాల్లోనూ కొనుగోలు మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.



# హుజూరాబాద్ కూరపాటి ఆసుపత్రిలో 'హెర్నియా కార్నివాల్' పోస్టర్ ఆవిష్కరణ




**హుజూరాబాద్, మే 28 (జనంసాక్షి ) :** స్థానిక కూరపాటి హాస్పిటల్‌లో గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో 'హెర్నియా కార్నివాల్' (హెర్నియా సంబరాలు) పోస్టర్‌ను ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి రమేష్ బృందం ఘనంగా విడుదల చేసింది.?ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో ఈ నెల 31 (మే 31) నుండి జూన్ 31 వరకు కూరపాటి హాస్పిటల్, హుజూరాబాద్ నందు ప్రత్యేకంగా 'హెర్నియా కార్నివాల్'ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

**ఉచిత పరీక్షలు - రాయితీపై శస్త్రచికిత్సలు..**

కార్నివాల్ జరిగే రోజుల్లో ప్రతిరోజూ హాస్పిటల్‌లో హెర్నియా వ్యాధికి సంబంధించిన ఉచిత నిర్ధారణ పరీక్షలు నిర్వహించబడతాయని, రాయితీతో లాపరోస్కోపీ చికిత్సలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ క్యాంపులో పరీక్షలు చేయించుకుని, హెర్నియా ఉన్నట్లు నిర్ధారణ అయిన రోగులందరికీ కూరపాటి హాస్పిటల్‌లోనే అధునాతన లాపరోస్కోపీ విధానం ద్వారా ప్రత్యేక రాయితీ ధరలతో శస్త్రచికిత్సలు చేయబడునని ఆయన పేర్కొన్నారు.హెర్నియా సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమేష్ కోరారు. నొప్పి వస్తుందనే భయంతో చాలామంది హెర్నియా ఆపరేషన్‌ను వాయిదా వేస్తూ, సమస్య మరింత క్లిష్టంగా మారిన తర్వాత వైద్యులను సంప్రదిస్తున్నారని ప్రముఖ వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, ప్రజల్లో హెర్నియాపై అవగాహన కల్పించేందుకు, సామాన్యులకు సైతం అత్యాధునిక లాపరోస్కోపీ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ...హెర్నియా సమస్యను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంతో సురక్షితమని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన లాపరోస్కోపీ విధానం ద్వారా శస్త్రచికిత్స ఎంతో సులువుగా, తక్కువ నొప్పితో కూడుకుని ఉంటుందని వివరించారు.హుజూరాబాద్ పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ అవగాహన, వైద్య సేవల కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ కార్తీక్ కూరపాటి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని రోగులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**పెద్ద కొడప్గల్ మే 28 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంతో పాటు కాటేపల్లి గ్రామంలో గురువారం బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను, త్యాగ నిరతిని మత గురువు వివరించారు. అనంతరం శాంతి, సౌభాగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ చెప్పు కుంటూ ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# ఉల్లంపల్లిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలు

## ఈద్గా నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముస్లింసోదరుల వినతి...

**చిగురుమామిడి మే28(జనంసాక్షి):** మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో (ఈద్-ఉల్ ఆదా) పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉల్లంపల్లి గ్రామంలోని ఈద్గా స్థలం వద్ద ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై చిన్న పెద్ద తేడా లేకుండా ప్రత్యేక హీద్ నమాజులు నిర్వహించారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి నొకరు ఆలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నారులు యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణం చేశారు.గ్రామ సర్పంచ్ అలవాల శంకర్ కార్యక్రమానికి హాజరై ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, భక్తి, కరుణ, సహనాలకు,ప్రాతికైన పవిత్ర పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు,శాంతి సమృద్ధిని ఇవ్వాలని,అల్లాహు దయతో ప్రజలంతా బాగుండాలని వారు కోరారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సయ్యద్ షరీఫ్ మాట్లాడుతూ మండలంలోనే అత్యధికంగా ముస్లిం సోదరులు ఉన్న ఉల్లంపల్లి గ్రామంలో ఈద్గా నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి నిర్మాణం జరిగేలా చొరవ చూపాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు.మత్తడి వద్ద ఉన్న స్థలంలో ఈద్గా నిర్మాణానికి అధికారులు మంత్రి సహకరించాలని కోరారు. చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల్లో బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలవాల శంకర్,వార్డు సభ్యుడు సయ్యద్ షరీఫ్,సయ్యద్ కమాలుద్దీన్, సయ్యద్ ఫఖీరుద్దీన్,షేక్ నన్నే సాబ్,సయ్యద్ గోరేమియా,సయ్యద్ అలీఫ్,సయ్యద్ కమల్ ,షేక్ చోటే మియా,పటాన్ సాదుల్లా,ఎస్ కే ఛానల్,ఎస్.కె కాసిం,ఎస్ కే షరీఫ్,పటాన్ సలీం తదితరులు పాల్గొన్నారు.



# ఆటో కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్‌రెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక ప్రధాన చౌరస్తా అడ్డా-2 ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో 40 మంది ముస్లిం ఆటో డ్రైవర్లకు బక్రీద్ సందర్భంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించినట్టు పార్టీ సీనియర్ నాయకుడు జాహెద్‌పాషా వెల్లడించారు. అనంతరం ఆటో యూనియన్ అడ్డా-2 అధ్యక్షులు అన్ను భాయ్ కుమారుని ఉన్నత చదువుల కోసం వీహెచ్ఆర్ ఫౌండేషన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు జాహెద్‌పాషా మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయమని..ఆ ఉద్దేశంతోనే ఏ పండుగ వచ్చినా కూడా సంబంధిత సామాజిక వర్గానికి చేయూత అందించడమే వీహెచ్ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు.అలాగే పండుగపూట ప్రతిఒక్కరి జీవితాలలో వెలుగులు నింపేందుకే నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాలలో సంతోషాన్ని చూసేందుకే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పండుగ పూట నిత్యవసరకులు అందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్‌రెడ్డికి ఆటో కార్మిక సేవా సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సేవా సమితి అధ్యక్షుడు కడార్ల శ్రీధర్, పొలాడి శ్రీనివాసరావు బూరుగు వంశీకృష్ణ, నారమళ్ళ రమేష్, జక్కుల ప్రేమ్‌కుమార్, కొండ సురేష్, నూతి రాజ్‌కుమార్, అస్లాం, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు..

వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.పండుగ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈద్గాలు, మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులు,అసత్య ప్రచారాలను నమ్మవద్దని సీపీ సూచించారు.ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు స్థానిక పోలీసులను లేదా డయల్-100ను సంప్రదించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# జగిత్యాలలో వివాహిత అవయవ దానం

## పలువురి జీవితాల్లో వెలుగులు ప్రసరించి మానవత్వం చాటుకున్న సుప్రియ..



**జగిత్యాల జగిత్యాల జిల్లా మే 28 (జనంసాక్షి):** జగిత్యాల పట్టణం లోని హనుమాన్ వాడ కు చెందిన అక్కపెల్లి ప్రవీణ్ సతీమణి సుప్రియ (25) అనే మహిళ స్కూటీ బండి నడిపించడం నేర్చుకునే క్రమంలో బండి పై నుండి ప్రమాదవశాత్తు పడి తలకు బలమైన గాయాలు కాగా, చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారు.గత 3 రోజులుగా యశోద ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కానీ ఆమె ఆరోగ్యం కుదుటపడక పోగా మరింత విషమంగా మారి బ్రెయిన్ డెడ్ (జీవన్మృతురాలు) అయిందని తాను తిరిగి కోల్కోవడం కష్టతరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు.గత మూడు రోజులుగా మృత్యువు తో పోరాడిన సుప్రియ గతరాత్రి తుది శ్వాస విడిచారు.దీనితో ఆమె భర్త అక్కపెల్లి ప్రవీణ్, కుటుంబ సభ్యులు మహిళ అవయవాలను స్వచందంగా దానం చేయడానికి ముందుకు రావడంతో, ఆసుపత్రి వైద్యులు జీవన్ దాన్ ప్రతినిధులతో మాట్లాడి అవయవ దానం చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు.దీనితో సుప్రియ శరీరంలోని ప్రధాన అవయవాలైన గుండె, ఊపిరితిత్తులు, కళ్ళు,మూత్రపిండాలు తదితర అవయవాలు దానం చేశారు.

# వీణవంక లో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**వీణవంక మే 28 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంతో పాటు చల్లూర్ గ్రామంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి దేశంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని ప్రార్థనలు చేశారు.అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాల వద్ద మత బోధకులు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.త్యాగం,సేవా భావానికి ప్రతీకగా ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటామని తెలిపారు.ముస్లిం సోదరులు కొత్త దుస్తులు ధరించి సందడి చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,యువకులు,వివిధ వర్గాల ప్రజలు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాలలో స్నేహభావ వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని వారన్నారు.మత గురువులు జాకీర్ హుస్సేన్,ముస్లిం సోదరులు అబ్దుల్ హమీద్,షేక్ మజార్



అహ్మద్,ఎండి నసీరుద్దీన్,సయ్యద్ కలిముద్దీన్,ఎండి నవాజుద్దీన్,ఎండి సాహెబ్ హుస్సేన్,ఎండి రియాజుద్దీన్, అబ్దుల్ కరీం,ఎండి మహబూబ్ ఖాన్,ఎండి నిజాముద్దీన్,ఎండి పాషా,ఎండి తాజుద్దీన్,ఎండి ముస్తాక్ ఖాన్, చల్లూర్ ముస్లిం సోదరులు..ఎండి పసియుద్దీన్,ఎండి కలాం,ఎండి మోయిన్ జానీ,సయ్యద్ మతిన్,ఎండి నసీరుద్దీన్,ఎండి జాఫర్,ఎండి అప్సర్, ఎండి ఖాదర్,తోపాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




# ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నీరటి శంకర్ నియామకం

## మంత్రి వివేక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న శంకర్

**సుల్తానాబాద్,మే 28(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత నీరటి శంకరును ఐఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించారు. బుధవారం శంకర్ కు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన నీరటి శంకర్, మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకం చేసినందుకు పదవికి న్యాయం చేస్తానని, శంకర్ తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణకు, పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావుకు, ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డికి, ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా కు, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు నీరటి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. నీరటి శంకర్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా నీరంటే శంకర్ ఐఎన్టీయూసి లో సీనియర్ నాయకునిగా పనిచేస్తున్నారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన కౌన్సిలర్ సాయికిరణ్

**సుల్తానాబాద్,మే28(జనంసాక్షి) :**



ఇటీవల మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలో మృతి చెందిన కీర్తిశేషులు న్యాతరి మొండయ్య, కీర్తిశేషులు మలారపు లింగయ్య కుటుంబాలను గురువారం ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ నివాసాలకు వెళ్లి పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇరు కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాతరి దేవేందర్ కుమార్, అరెపల్లి హేమన్ రాజ్, మామిడిపల్లి శ్రీకాంత్, కొంద్ర వినయ్, అరెపల్లి ప్రతాప్, అరెపల్లి చోటు, అరెపల్లి పవన్, మణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## తాటి చెట్టు పైనుండి క్రింద,పడి గీతా కార్మికుడి మృతి

**సుల్తానాబాద్,మే 28 (జనంసాక్షి) :**



మండలం లోని కాట్నపల్లి గ్రామానికి చెందిన వీరగోని బక్కయ్య మృతి చెందారు. గురువారం తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో పైనుంచి జారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి, సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శరీరంలోని పలు భాగాల్లో తీవ్ర గాయాలు కావడంతో, 108 అంబులెన్స్ ద్వారా కరీంనగర్ కు తరలించారు. ఆస్పత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వేణుగోపాల్ తెలిపారు. ప్రభుత్వం గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్, మాజీ ఎంపీపీ పాల రామారావు,గీత కార్మిక సంఘం అధ్యక్షులు పోన్నం పోచమల్లు, ప్రభుత్వాన్ని కోరారు.





## అంజన రా రైస్ మిల్లు ముందు గ్రామస్తుల ఆందోళన

**సుల్తానాబాద్,మే 28(జనంసాక్షి) :**
మండలంలోని కందునూరుపల్లి అనుబంధ గ్రామం హనుమాన్ల పల్లి లో గల అంజనా రా రైస్ మిల్లు ముందు హనుమాండ్ల పల్లి గ్రామస్తులు గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజనా రా రైస్ మిల్లుకు, బాయిల్డ్ రైస్ మిల్లుగా అనుమతి ఇవ్వద్దని ధర్నా నిర్వహించారు. అనుమతి ఇవ్వకముందే బాయిల్డ్ రైస్ మిల్లు పనులు నిర్వహిస్తున్నారని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాగ్వివాదం జరిగింది. పనులు నిలిపివేయకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి అంజయ్య ,ఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు సంతోష్, గ్రామస్తులు శ్రీనివాస్,లక్ష్మణ్‌తోపాటు హరీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.





## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని పంచాయతీకి అందించిన దాత

**ఎడపల్లి, మే 28 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం మంగళ్ పాడ్ గ్రామంలో గురువారం తన తల్లిదండ్రులు కీర్తిశేషులు అయిన చాకలి భూదవ్వ, చాకలి సాయన్నల జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని గురువారం గ్రామ సర్పంచ్ చేపూరు వీణ శ్రీనివాస్ గౌడ్ కు దాత చాకలి అబ్బయ్య అందించారు. రెండు లక్షల 70వేల రూపాయల విలువ చేసే వైకుంఠ రథాన్ని తన స్వంత నిధులతో తయారు చేయించడం ఎంతో అభినందనీయమని గ్రామ సర్పంచ్ చేపూరు వీణ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాల్గవ రోజుకు చేరుకున్న వివోఏల నిరవధిక సమ్మె

**ఎడపల్లి, మే 28 ( జనంసాక్షి ) :**



తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వివోఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి నాలుగవ రోజుకు చేరుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివోఏలకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలను అందించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, వివోఏలకు సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యం 20 లక్షల వరకు కల్పించాలని, ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలని జీవో 58 ను సవరించాలని వారు కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయకపోతే ఈ సమ్మెను మరింత రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## బక్రీద్ పండుగ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**బోధన్, మే 28 (జనంసాక్షి) :** బక్రీద్ పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్లలో పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా గురువారం బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సి రోడ్డు ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈద్గా పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు , ట్రాఫిక్ నియంత్రణ , పార్కింగ్ సదుపాయాలు , భక్తుల రాకపోకలు , సీసీ కెమెరాల పనితీరు తదితర అంశాలను కమిషనర్ గారు క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని , శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు పరస్పర సహకారంతో పండుగను సామరస్య వాతావరణంలో జరుపుకోవాలని , అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) శుభం



ప్రకాష్ , బోధన్ ఏసిపి శ్రీనివాస్ , సి.టి.సి ఎ.సి.పి రాజశేఖర్ , టౌన్ ఎస్.హెచ్.ఓ వెంకట్ నారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గంభీరావుపేట మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు

## హాజరైన తెలంగాణ రాష్ట్ర వాక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్

**గంధరావు పేట మే 28(జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా జామా మసీద్ ఈద్గా వద్ద వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వాక్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని ముస్లింలు.. మత పెద్దల ప్రవచనాలు విన్న తర్వాత అల్లాహ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.త్యాగానికి, భక్తికి ప్రతీక అయిన పవిత్ర బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రార్థనలు నిర్వహించి, ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా ఎస్సై అనిల్ కుమార్. బందోబస్తు ఏర్పాటు చేశారు అనంతరం పలు పార్టీల నేతలు నాయకులు ఒకరికొకరు అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు వివిధ పార్టీల నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

## - మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాంపల్లి దాస్

**మంథని, (జనంసాక్షి) :**
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కింద షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ 1950 క్లాస్ 3లోని మతపరమైన నిబంధనలు పూర్తిగా చట్టవిరుద్ధమైనవని, వీటిని వెంటనే తొలగించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాంపల్లి దాస్ డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను చర్చిలో దళిత క్రైస్తవులు హక్కుల సాధన కోసం మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన ఎస్సీ హోదాను రద్దు చేయడం న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమన్నారు. మతం మారినంత మాత్రాన వారిని ఎస్సీ జాబితా నుంచి తొలగించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే కాక రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఎస్సీలు ఏమతం ఆచరించినా వారికి ఎస్సీ హోదా కోల్పోకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17, 21, 25 ప్రకారం అందరికీ సమాన హక్కులు లభించేలా షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ 1950లోని మతప రమైన ఆంక్షలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని ఓసీ, బీసీ, ఎస్టీలకు ఏవిధమైన సమాన హక్కులు ఉన్నాయో ఎస్సీలకు కూడా అవే హక్కులు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ



సమావేశంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కలువల సామెల్, ప్రధాన కార్యదర్శి రెవరెండ్ సిరిపురం అబ్రహం, కోశాధికారి రెవరెండ్ మంథని మార్క్, పాస్టర్లు దూడ మహేష్ , అజ్మీరా దయరాజు, కన్నూరి కృపావరం, ఎలీషా తో పాటు పాస్టర్లు సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

## జిపి ట్రాక్టర్ డ్రైవర్ గా మారిన సర్పంచ్ భర్త

**మంథని, ( జనంసాక్షి ) :**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించాల్సిన ట్రాక్టర్ డ్రైవర్ అనివార్య కారణాల వల్ల విధులకు హాజరు కాకపోవడంతో గ్రామంలో పారిశుద్ధ్య, పరిశుభ్రత పనులు అంతరాయం కలగకుండా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధి, పెంచికల్ పేట్ గ్రామ సర్పంచ్ భర్త పల్లె నారాయణ స్వయంగా ముందుకు వచ్చి ట్రాక్టర్ డ్రైవర్ బాధ్యతలను నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం ముఖ్యమనే దృష్టితో చెత్త తరలింపు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగేందుకు ఆయన తీసుకున్న ఈ బాధ్యతాయుత నిర్ణయాన్ని గ్రామస్తులు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ముందుండే శ్రీ పల్లె నారాయణ, గ్రామ అభివృద్ధి మరియు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. ప్రజా సేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



## రుద్రంగిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

రుద్రంగి మే 28 (జనం సాక్షి )
రుద్రంగి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు ఉదయాన్నే మసీదు ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నమాజు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా సిఐ రవీందర్ ఎస్సై మోతిరామ్ నాయక్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం పెద్దలు మాట్లాడుతూ త్యాగం విశ్వాసానికి ప్రతికగా బక్రీద్ పండుగను జరుపుకుంటామని తెలిపారు అల్లా దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.



## ప్రభుత్వ విప్ ను కలిసిన ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి

**రుద్రంగి, మే 28 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ సామ మోహన్ రెడ్డి గురువారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులపై ప్రభుత్వ విప్‌కు సామ మోహన్ రెడ్డి విన్నవించారు.దీనిపై ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్నం నవీన్, ఇప్ప మల్లేశం,పీసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత ఎన్టీఆర్

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ( జనంసాక్షి ) :**
తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత స్వర్గీయ ఎన్టీ రామారావు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మంథని బొక్కలవాగుపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. సినీ రంగంలో నటనకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్, రాజకీయాల్లో సామాన్యుడి స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికి తెలుగుప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకులు ఎన్టీఆర్ అని, ఆయన సేవలను మరిచిపోరని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.

# జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెద్ద కొడప్గల్ మే 28 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ భాస్కర్, టికారం తండాలో సర్పంచ్ రాజేందర్ జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. జొన్నలను దళారులకు విక్రయించి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామప్ప, మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.





# నేడే వేలంపాట

పెద్ద కొడప్గల్ మే 28 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలో గల గ్రామ పంచాయతీ రేకుల షెడ్డులను (షట్టర్లు) సెంటర్ లైటింగ్ పనులలో భాగంగా తొలగిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. అట్టి రేకుల షెడ్డు, రాడులను శుక్రవారం వేలంపాట ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు శుక్రవారం ఉదయం 11 గంటలకు రావాలని, ముందుగా 10,000 రూపాయలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. వేలంలో ఇనుప రేకులు, రాడ్డులను దక్కించుకున్న వారు సొంత డబ్బులతో తొలగించుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**ఇల్లంతకుంట మే 28(జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండలం వెల్జిపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లకోమటి శంకర్ తల్లి ఎల్లవ్వ సోషల్ మీడియా కన్వీనర్ సుధగొని రవీందర్ గౌడ్ తండ్రి మీనయ్య ఇటీవల మరణించారు. నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి మనోధైర్యాన్ని నింపారు.ఎమ్మెల్యే వెంట సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాజీ ఎంపీపీలు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య, , ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండా వెంకటేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, బొల్లారం పరుశురాములు, వేములవాడ రమణాచారి, సోనవేని పర్శరాములు, వేములవాడ శివ, వంగపల్లి నవీన్ రెడ్డి, గొల్ల కోమటి బాలయ్య, సోనవేని ఎల్లయ్య, సోమిరెడ్డి అనిల్ రెడ్డి, కుమ్మరి ప్రశాంత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభావంగా నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు

## కరీంనగర్ నియోజకవర్గం పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, మే 28 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు గురువారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి తదనంతరం పార్టీ పాతక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు చలనచిత్ర సీమలో ఒక వెలుగు వెలిగిన నటుడు నందమూరి తారక రామారావు 303 చిత్రాలలో నటించి,16 చిత్రాలకు దర్శకత్వం వహించి 8 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించి రాముడిగా, కృష్ణుడిగా, భీముడిగా, భీష్ముడిగా, శివుడిగా, రావణాసురుడుగా అనేక పాత్రలు చేసినటువంటి ఏకైక నటుడు నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. తెలుగువారి గుండెల్లో, ప్రతి ఇంట్లో ఎన్టీఆర్ చిత్రపటాలు పెట్టుకొని పూజిస్తున్న రోజుల్లో నా తెలుగువారికి ఏదైనా చేయాలని తపనతో తన విలాసవంతమైనటువంటి జీవితాన్ని వదులుకొని తెలుగు ప్రజల కోసం ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని తెలుగుదేశం పార్టీ పెట్టి కేవలం 9 నెలల్లో అధికారంలోకి వచ్చినటువంటి మహానేత నందమూరి తారక రామారావు అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పెను మార్పులకు నాంది పలికినటువంటి నాయకుడు నందమూరి తారక రామారావు అని పేదవాడికి కూడు, గుడ్డ, నీడ ఈ మూడు అంశాలతో బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ముద్ర వేసుకున్న నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, మద్యపాన నిషేధం, ప్రతి పేదవాడికి పక్క గృహాలు, వృద్ధులకు పింఛన్లు, దళిత బిడ్డలకు సంక్షేమ హాస్టళ్లు, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు జనతా వస్త్రాలు, పటేల్ పట్వారి, జమీందారీ భూస్వాముల దేశముఖ్ ల వ్యవస్థను రద్దుచేసి మండలాలను ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చినటువంటి నాయకుడు, బానిస బతుకులను దూరం చేసి పేదవాడి గుండెలో చిరస్థాయిగా నిలిచినటువంటి నేత జన్మించి నేటికీ నూట మూడు సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో ఆ మహానుభావుడికి నా శతకోటి వందనా అని కొనియాడారు. ఆ తరువాత హైదరాబాద్ రోడ్డు లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వెళ్లి విగ్రహానికి గజమాల అలంకరణ చేయడం జరిగింది. అక్కడి నుండి అన్న పేరు మీద బైపాస్ లోని తీగల వంతెన వద్ద ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధా ఆశ్రమం లో గల 200 మంది వృద్ధులకు అన్నప్రాసద వితరణ కార్యక్రమం జరపడం జరిగింది. ఆ తరువాత మార్కెట్ లోని వెంకటేశ్వర్ల గుడి వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అన్నప్రాసద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగుల బాలగౌడ్, రొడ్డ శ్రీనివాస్, సందబోయిన రాజేశం, రొడ్డ శ్రీధర్, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినిత్, లొంక భాస్కర్ శర్మ, కళ్యాడపు నరేష్, సాధినేని ప్రభాకర్, వైద భూపతి, తీగుట్ల రమేష్ కుమార్,ఇట్ట మల్లేశం,తాటికొండ శేఖర్, బండిపల్లి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.





## ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఇల్లంతకుంట మే 28(జనంసాక్షి )** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.దామెర సత్యం మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందరరెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్, ఎల్లోజీ, ఇస్మైల్, బాలయ్య, లక్ష్మణ్ గౌడ్, వెంకటయ్య, మైసయ్య,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లీని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట మే 28(జనంసాక్షి)** ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో భాగంగా గౌరవ మానకొండూరు మాజీ శాసన సభ్యులు శ్రీ రసమయి బాలకిషన్ గురువారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారినీ దర్శించుకున్నారు ఆలయ కమిటీ వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ సిద్ధం వేణు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లుగారీ రవీందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపెలి వేణు రావు, సర్పంచ్ మోహన్ రావు, ఉప సర్పంచ్ లు దోమటి అజయ్, కర్ల వంశీ.చెరుకుపల్లి రాజిరెడ్డి,ఉడుతల వెంకన్న, తూటీ పర్శరాములు,గౌట్టిపర్తి పర్షరామ్, విప్లవ్, గుండెటీ, ప్రశాంత, శశి,స్వామి,ప్రశాంత్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**బోధన్, మే 28 (జనంసాక్షి ) :** తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహా నటుడు, మహానేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతిని బోధన్ పట్టణం, పంటాకుర్దు గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి స్వీట్లు పంపిణీ చేస్తూ జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు సినీ రంగంలో తన అద్భుత నటనతో దేవతా పాత్రలకు ప్రాణం పోసి కోట్లాది తెలుగు ప్రజల అభిమానాన్ని సంపాదించిన ఎన్టీఆర్ గారు నటసార్వభౌముడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. తెలుగు సినిమా ఖ్యాతిని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి సినీ రంగానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం రూ.2 కిలో బియ్యం పథకం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం, గ్రామీణాభివృద్ధికి కృషి చేయడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు. తెలుగు జాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ గారి సేవలు, ఆశయాలు ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ ఆయనకు వినమ్ర నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోట గోపాల్ రెడ్డి, పావులూరి వెంకటేశ్వరరావు, బాలగంగాధర్ రావు, బదూరి కృష్ణారెడ్డి, సచిన్ పటేల్, బోధన్ మండల కార్యదర్శి ఈశ్వరరావు, తన్నీరు సుబ్బారావు, పావులూరి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, చల్లా శ్రీనివాసరావు, సుధాకర్ మేస్త్రి, అల్లం నేని సాయి, బాబురావు, రామారావు, ఎం రామారావు, వి వెంకటేశ్వరరావు, గోగినేని సుబ్బారావు, విఠల్, బొగుళ్ళ వినోద్, వై. సత్యనారాయణ, మార్ని రాజా, ఎం రవికుమార్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మొగ్దూంపూర్‌లో అక్రమ ఇసుక డంప్‌లపై పోలీసుల దాడి

### ఇద్దరు నిందితుల అరెస్ట్.. ఇసుక సీజ్

**కరీంనగర్ రూరల్, మే 28, (జనంసాక్షి)** కరీంనగర్ రూరల్ మండలం మొగ్దూంపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో అక్రమంగా ఇసుక నిల్వ చేసిన డంప్ ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అక్కడ భారీగా నిల్వ చేసిన ఇసుక డంప్ కనిపించగా, సమీప ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో వారు కరీంనగర్ కిసాన్ నగర్‌కు చెందిన నీరుకుళ్ళ అనిల్ మొగ్దూంపూర్ గ్రామానికి చెందిన వడ్లూరి మల్లేష్‌గా గుర్తించారు. పోలీసులు లోతుగా విచారించగా, మానేరు వాగు నుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తవ్వి, ట్రాక్టర్ల ద్వారా తరలించి మొగ్దూంపూర్ గ్రామ సమీపంలో నిల్వ ఉంచి, అనంతరం కరీంనగర్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు.అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను పోలీసులు సీజ్ చేసి పంచనామా నిర్వహించారు. అనంతరం నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.




## దుకాణం లీజు లైసెన్స్ వేలం పాట వాయిదా

**బోధన్, మే 28 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో గురువారం రెండు సంవత్సరాలకు గాను వేలం పాట నిర్వహించగా పాతాదారులు ఎవరు రానందున లీజు లైసెన్స్ వేలంపాటను వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి నాయకం రాములు తెలిపారు. ఈ మేరకు తదుపరి లీజు లైసెన్స్ వేలంపాట తేదీని ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవో రాములు, గ్రామ పెద్దలు బీర్కూరు బుజ్జి, పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.



## తరగతి గదులకు రంగులు వేసేందుకు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి విరాళం

**ఎడపల్లి, మే 28 ( జనంసాక్షి )** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎడపల్లి పూర్వ విద్యార్థి కృష్ణ శర్మ గారు (మల్లాదిడ వడ్లమూడి ఫ్యామిలి) తాను చదువుకున్న పాఠశాల మీద మమకారంతో పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి సంవత్సరం తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు. కిచెన్ షెడ్ నిర్మాణం, పాఠశాల క్రీడా మైదానంలో మొరం, విద్యార్థుల బెంచీలకు మరమ్మత్తులు మరియు గత విద్యా సంవత్సరంలో 2 లక్షల రూపాయల వ్యయంతో మెయిన్ బిల్డింగ్ కు రంగులు వేయించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సంవత్సరం కూడా సుమారు 75 వేల రూపాయలతో మిగతా తరగతి గదులకు రంగులు వేయించడానికి ముందుకు వచ్చి పనులు ప్రారంభించి గ్రామం పట్ల, పాఠశాల పట్ల తమ అభిమానాన్ని చాటుతున్నందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేములపల్లి రవికుమార్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియచేశారు.






## గురుకుల ప్రవేశాల్లో సత్యశోధక్ విద్యార్థుల ఘన విజయం

- 24 మంది విద్యార్థులు ఎంపిక.. పాఠశాలకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు
- విద్యార్థులను అభినంధించిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య

**సిరికొండ, మే 28 (జనంసాక్షి):**

ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 24 మంది వివిధ గురుకుల పాఠశాలలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదల, కృషి మరియు సరైన మార్గదర్శకత్వంతో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఈ ఫలితాలు నిరూపించాయని అన్నారు.గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు విద్యార్థుల నిరంతర శ్రమ ప్రధాన కారణాలని పేర్కొన్నారు.గురుకుల పాఠశాలలకు ఎంపికైన విద్యార్థుల్లో జి. ప్రణిత - ధర్మారం జి, ఎం. రుద్ర - ధర్మారం బి, డి. అభిలాష్ - ధర్మారం బి, బి. రిష్విత్ - ధర్మారం బి, కె. ధర్షిణి - సుద్దపల్లి, ఆర్. అద్విత - సుద్దపల్లి, వి. సాహిత్య - చిమన్‌పల్లి జి, పీ. నిత్యశ్రీ - చిమన్‌పల్లి జి, టి. కీర్తిక - చిమన్‌పల్లి జి, ఎస్. దీక్షిత - చిమన్‌పల్లి జి, కె. అభినయ్ - చిమన్‌పల్లి బి, కె. అభిషేక్ - చిమన్‌పల్లి బి, ఎం. శ్రీవర్షిణి - బోధన్ జి, జి. అక్షయ్ కుమార్ - బోధన్ బి, బి. శ్యాంసుందర్ - యెల్లారెడ్డి, టి. శివచరణ్ - యెల్లారెడ్డి, బి. అఖిరానందన్ - ఉప్పల్‌వాయి, ఎం. శశి కుమార్ - ఉప్పల్‌వాయి, సిహెచ్. అభిలాష్ - ఇందల్‌వాయి, ఎన్. ప్రిన్సీజోయ్ - కంజర, బి. సుకృతి - తిర్మన్‌పల్లి, ఎ. రజ్నీష్ - వేల్పూర్, జి. అశ్విన్ - రాంపూర్, జి. రిష్వంత్ గౌడ్ - పోచంపల్లి ఎంపికయ్యారు.

ఈ విజయంతో పాఠశాలకు జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### బీజేపీ జిల్లాస్థాయి ప్రశిక్షణ శిబిరంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి

**బోధన్, మే 28 ( జనంసాక్షి ) :**



రాష్ట్ర నాయకత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నూతన పదాధికారుల నైపుణ్యాలను మెరుగుపరచడం, పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా రెండు రోజుల పాటు నిజామాబాద్ లోని పద్మావతి గార్డెన్స్‌లో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన జిల్లా స్థాయి పండిత్ దీనదయాళ్ ప్రశిక్షణ శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి గారు పాల్గొని మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి, ప్రజల్లో పార్టీపై మరింత విశ్వాసం పెంపొందించాలని సూచించారు. అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలం అని పేర్కొంటూ, సేవాభావంతో ప్రజల మధ్య ఉండి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ శిక్షణా శిబిరాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపి, పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, భరత్ రెడ్డి, బోధన్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, జిల్లా కార్యదర్శి మైస రాధా, కూరెళ్ల శ్రీధర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి, పిల్లి శ్రీకాంత్ ఐటీ సెల్ ఇంచార్జి, వివిధ మండలాల అధ్యక్షులు సరిన్, ఇంద్రకరణ్, గోపికిషన్, గంగాధర్, సిర్ప సుదర్శన్, యోగేష్, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





### పి.సి.సి ప్రధాన కార్యదర్శిని పరామర్శించిన సీనియర్ నాయకులు

**భిక్కనూరు మే 27 (జనం సాక్షి మండల ప్రతినిధి)**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు పిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని, హైదరాబాద్ లో స్టార్ హాస్పిటల్ బంజారాహిల్స్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భిక్కనూరు మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నంద రమేష్ ముదిరాజ్,తాజా మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెద్ద బచ్చుగారి నరసింహ రెడ్డి, అంకం రాజు, ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి సుదర్శన్, తదితరులు కలిసి ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, శాస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తై ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యులు తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు, నాయకులు మాట్లాడుతూ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు.

### విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన సువీన్ యాదవ్



**బోయిన్ పల్లి మే 28 (జనం సాక్షి)**

బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మనబోయిన సువీన్ యాదవ్ గురువారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సువీన్ యాదవ్‌కు విప్ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సువీన్ యాదవ్ కుటుంబంతో ఉన్న పాత అనుబంధాన్ని ఆది శ్రీనివాస్ గుర్తుచేసుకున్నారు. సమావేశంలో తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్, మహమ్మద్ హుస్సేన్, గుడి శ్రీనివాస్ రెడ్డి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**చొప్పదండి, మే 28 (జనం సాక్షి ):**

చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న సమ్మర్ వాలీబాల్ క్యాంప్ క్రీడాకారులకు చిన్న ఎల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణ 10వ వార్డు కౌన్సిలర్ గుర్రం సుజిత్ క్రీడాకారులకు టీషర్ట్ ఢ షాట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ శ్రవణ్ కుమార్. చంద్రమౌళి. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






### తొలితరం తెలంగాణ ఉద్యమ అమరుడు పాలమూరి పెద్ద శంకరయ్య వర్ధంతి

**నిజామాబాద్ అర్బన్ మే 28 జనంసాక్షి :**

తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమంలో అమరుడు అయిన పాలమూరి పెద్ద శంకరయ్య 56 వర్ధంతిని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ దళిత బహుజన మైనార్టీ సంగం జిల్లా అధ్యక్షుడు పాలమూరి జ్యోతిరాజ్ తెలిపారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన సంగ సభ్యులు పాలమూరి నిఖిల్ సాయి, జిలుకర లక్ష్మణ్, శ్రీనివాస్, న్యాయవాది ఆశ నారాయణ లతో కలిసి మాట్లాడారు.మహబూబ్ నగర్ జిల్లా పాలెం గ్రామానికి చెందిన పెద్ద శంకరయ్య 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో మర్రి చెన్నారెడ్డి పిలుపు మేరకు తన సహచర ఉద్యమకారులతో కలిసి హైదరాబాద్ కు చేరుకుని అఫ్జల్ గంజ్ ప్రాంతంలో జరిగిన పోలీసు కాల్పుల్లో అమరుడు అయ్యారని వివరించారు.వారి అమరాత్వాన్ని యాది చేసుకునే కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లో గల మహనీయుల పార్క్ లో పెద్ద శంకరయ్య వర్ధంతి నిర్వహిస్తున్నామని తెలిపారు. నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి సభను విజవంతం చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ అర్పణ చేసుకున్న వారి కుటుంబాలకు ప్రభుత్వం సహాయకారిగా ఉండి ఆదుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ ఆకాంక్షలు నేటి తరానికి చేర వేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించిన అమరుల త్యాగాలకు సరైన గుర్తింపు లభించడం లేదని జ్యోతిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# సేకరించిన ధాన్యం వెంటనే తరలించాలి

### రవాణాకు తగిన వాహనాలు సిద్ధంగా ఉంచాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశం

**బోయినిపల్లి, మే 28 (జనంసాక్షి)**

రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.గురువారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్‌నగర్‌తో పాటు బోయినిపల్లి మండల కేంద్రం, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తూకం వేసి తరలించాలని, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.ఇటీవల కురిసిన వర్షాలతో తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వమే ధాన్యం సేకరిస్తుందని భరోసా కల్పించాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. తూకం వేసిన ధాన్యాన్ని లోడింగ్ చేయడానికి హమాలీల సంఖ్య పెంచి కొనుగోళు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.





## షార్ట్ సర్క్యూట్ తో పంట పొలాలు దగ్ధం

### రైతులపశుగాసం, ఓటర్ కేబుల్, పైపులు, స్టార్ట్ ర్లు దగ్ధం..

### నష్టపోయిన రైతులకు పరిహారం అందించండి..

**గంభీరావుపేట మే 28( జనంసాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రమాదశాత్తు పంట పొలాల్లో గురువారం మంటలు చెలరేగాయి. రైతులు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఎండ వేడితోపాటు బలంగా గాలులు వీచడం తో మంటలు వ్యాపించాయి. పంట పొలాలలో వివిధ రైతుల మోటర్ వైర్లు, పైపులు పశుగాసం గడ్డి కట్టలు కాలిపోయాయి. జరిగిన అగ్నిప్రమాదం లో, మోటర్ వైర్లు, పైపులు కాలి పోయాయని బాధిత రైతు తన పంట అవశేషాలను కాల్చేందుకు నిప్పంటించాడు లేక ప్రమాదవశాత్తు. మంటలు చిలరేగాయ ఎండల తీవ్రతతో పాటు వడగాలులకు సుమారు వందల ఎకరాల వరకు మంట వ్యాపించాయి. డ్రిప్ పైపులు, కరెంట్ మోటర్లు, స్టాటర్లు, కేబుల్ వైర్లు, పంటలకు నీరందించే పైపులు, బోరు మోటర్లు అగ్నికి ఆహుతయ్యాయి. రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి కాలిపోయిన పశుగ్రాసానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు.



నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో బక్రీద్ శుభ సందర్భంగా ఈదుగాల వద్ద భారీగా చేరిన ముస్లిం యువకులు ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తూ ఆ భగవంతుడు ఎల్లవేళలా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు మజీద్ ఇమామ్ మాట్లాడు తాహిర్ ఆ భగవంతుని కృప వలన అందరూ బాగుండాలని అన్నదమ్ముల కలిసిమెలిసి ఉండాలని హిందూ ముస్లిం భాయ్ భాయ్ గా ఉండాలని ప్రార్థన చేశామని అన్నారు ఇందులో భాగంగా జలీల్ భాయ్ జమ్మూ అత్తర్ అన్న జలీల్ ఖలీల్ నోమన్ హర్షత్ పెద్దఎత్తున ముస్లిం సోదరులు ప్రార్థనలో పాల్గొన్నారు.

## కప్పల వాగు బ్రిడ్జిపై మళ్లీ వర్షాల ప్రభావం

### ఇరువైపులా గుంతలు... శాశ్వత పరిష్కారం కోరుతున్న గ్రామస్తులు



**సిరికొండ, మే 28 (జనంసాక్షి):**

సిరికొండ మండలం కొండూరు గ్రామ సమీపంలోని కప్పల వాగుపై ఉన్న హై లెవెల్ బ్రిడ్జి వద్ద రహదారి మళ్లీ దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు బ్రిడ్జి సమీప రోడ్డు కోతకు గురికాగా, ఇటీవల ప్రభుత్వం తాత్కాలికంగా మరమ్మతులు చేసి మొరం పోసింది. అయితే మొన్న రాత్రి కురిసిన వర్షానికి ఆ మొరం కొట్టుకుపోవడంతో బ్రిడ్జికి ఇరువైపులా పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. బ్రిడ్జికి రైలింగ్ లేకపోవడంతో వాహనదారులు, పాద చారులు ప్రాణభయంతో ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు పోసిన మొరం మళ్లీ కొట్టుకుపోకుండా పటిష్టమైన రక్షణ గోడలు, డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేసి బ్రిడ్జికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక రోడ్డు పూర్తిగా దెబ్బతింటే సిరికొండ మండలం నుండి నిజామాబాద్‌కు వెళ్లే ప్రధాన రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించి అత్యవసర చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కోను కార్పేస్తో ముప్పు



**ముస్తాబాద్ మే 28( జనంసాక్షి)**

కోనో కార్పస్ తో ముంచుకొస్తున్న ముప్పు అందమైన ఆకుపచ్చని రంగు వెనుక దాగున్న అనారోగ్యం.శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలకు కారణమవుతున్న పుప్పొడి.భూగర్భ జలాలను పీల్చేస్తున్న రాక్షస వేళ్ల.డ్రైనేజీ వ్యవస్థకు విఘాతం. గోడలకు బీటలు.?నియంత్రణపై దృష్టి పెట్టాలని ప్రజల విన్నపం.పట్టణాల్లో, పల్లెల్లో రహదారికి ఇరువైపులా పచ్చదనం పెంచాలనే ఉద్దేశంతో నాటిన కోనో కార్పస్ చెట్లు ఇప్పుడు ప్రజల పాలిట శాపంగా మారుతున్నాయి. చూడటానికి ఎంతో ఆకర్షణీయంగా, త్వరగా పెరిగే ఈ విదేశీ మొక్కల వల్ల కలిగే దుష్ప్రయోజనాలపై పర్యావరణ వేత్తలు, వైద్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటి విస్తరణ వల్ల అటు పర్యావరణానికి, ఇటు మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నా.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నియంత్రణ చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆరోగ్యానికి 'విషపు' పుప్పొడి..సాధారణంగా ఈ చెట్లు ఏడాది పొడవునా పచ్చగా ఉంటాయి. అయితే, వీటి పువ్వుల నుంచి వెలువడే పుప్పొడి రేణువులు గాలిలో కలిసి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలను కలిగిస్తున్నాయి.దీనివల్ల ?ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి శ్వాస సంబంధిత వ్యాధులు తీవ్రమవుతున్నాయి.పిల్లలు, వృద్ధుల్లో అలర్జీలు, తుమ్ములు మరియు చర్మవ్యాధులు పెరగడానికి ఈ చెట్లే ప్రధాన కారణమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.భూగర్భ జలాలు. ఖాళీ కోనో కార్పస్ వేళ్లు చాలా లోతుకు మరియు వేగంగా విస్తరిస్తాయి. ఇవి భూమిలోని తేమను, భూగర్భ జలాలను విపరీతంగా పీల్చేస్తాయి. దీనివల్ల చుట్టుపక్కల ఉండే ఇతర దేశీయ మొక్కలు ఎండిపోవడమే కాకుండా, భూగర్భ జలమట్టం పడిపోయే ప్రమాదం ఉంది.నిర్మాణాలకు తీరని నష్టంఈ చెట్ల వేళ్లు చాలా బలంగా ఉండటంతో, ఇవి భూమి అడుగున ఉన్న డ్రైనేజీ పైపులను, కేబుల్ వైర్లను చుట్టేసి ధ్వంసం చేస్తున్నాయి. ఇంటి ప్రహరీ గోడల దగ్గర ఈ మొక్కలు ఉంటే, వేళ్ల ఒత్తిడికి గోడలు బీటలు వారుతున్నాయి. రోడ్ల పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లను సైతం ఇవి పెకిలిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే కోనో కార్పస్ నర్సరీలను, పెంపకాన్ని ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో రహదారుల మధ్యలో ఇంకా వీటినే కొనసాగిస్తున్నారు. కొత్తగా నాటే మొక్కల విషయంలో అధికారులు నిబంధనలు పాటించడం లేదని, పాత చెట్లను తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఉన్నతాధికారులు స్పందించాలి.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పర్యావరణానికి హాని చేస్తున్న ఈ చెట్లను వెంటనే తొలగించాలని పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. వీటి స్థానంలో ఆక్సిజన్‌ను ఎక్కువగా ఇచ్చే వేప, రావి, జమ్మి వంటి స్వదేశీ మొక్కలను నాటాలని కోరుతున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం మేల్కొని కోనో కార్పస్ రహిత సమాజం కోసం చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాలి.

## తెలంగాణ పదం కాదు మా జీవన విధానం

### తెలంగాణ వాది, ఉద్యమకారుడు, ప్రదీప్ కుమార్



**జగిత్యాల బ్యూరో మే 28 : (జనంసాక్షి)**

తెలంగాణ పదం డిక్షనరి లో వెతికే పదం కాదని, అది నాలుగు కోట్ల ప్రజల హృదయ నాదం, అది మా జీవన విధానం అని తెలంగాణ వాది, ఉద్యమకారుడు, ప్రదీప్ కుమార్ అన్నారు. తెలుగుదేశం మహానాడు వేదికగా తెలంగాణా కు చెందిన పూర్వ టీడీపీ అధ్యక్షులు బక్కని నర్సింహులు తన ప్రసంగంలో భాగంగా తెలంగాణా పై నోటికి వచ్చినట్లు మాట్లాడడం తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని, ఆయన చేసిన వ్యాఖ్యలు అహంకార పూరిత ధోరణికి నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. పదేళ్లు గడిచిన పసుపు బ్యాచ్ ఇంకా తెలంగాణ పై విషం కక్కుతున్నారని, దానికీ జై తెలంగాణ నినాదం ఒక్కటే విరుగుడు అన్నారు.. మరొమారు తెలంగాణ సమాజం అంత ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, ఆ ఐక్యత, నినాదమే తెలంగాణా కు శ్రీరామ రక్ష అన్నారు. మన వేలుతో, మన కన్నె పొడిచే విధంగా కుట్రలు చేస్తున్న సీమంధ్ర 'బాబు' ల చిల్లర వేషాలు తెలంగాణా లో సాగవన్నారు. తెలంగాణ అనేది చరిత్రలో, శాసనాల్లో, సాహిత్యంలో ఉన్నదని.. దీనిపై అవగాహన లేని బక్కని నర్సింహులును ఒక అజ్ఞానిగా భావిస్తున్నామన్నారు. చంద్రబాబు మెప్పు కోసం, మా తెలంగాణ ను చులకన చేసి మాట్లాడడాన్నీ భవిష్యత్ క్షమించదన్నారు. కన్న తల్లీ పాలు తాగి, రొమ్ము గుద్దే ఇలాంటి తొత్తుల వల్లనే తెలంగాణాకు భవిష్యత్ లో ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. బక్కని నర్సింహులు వ్యాఖ్యలను రెండు కళ్ల సిద్ధాంత పితామహుడు చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు గానే భావిస్తున్నామని, అయనకు అలాంటి ఆలోచన లేకుంటే భేషరతుగా చంద్రబాబు ఆ వ్యాఖ్యలు ఖండించాలన్నారు. తెలంగాణా పట్ల అనుచిత, అభ్యంతకర వ్యాఖ్యలు చేసిన నర్సింహులు యావత్ తెలంగాణా సమాజానికి క్షమాపణలు చెప్పాలని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట మే 28 (జనంసాక్షి )**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. దామెర సత్యం మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పెద్ద వాల్గొట్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

**సిరికొండ, మే 28 (జనంసాక్షి) :**

సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్ గ్రామంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు దేశం, రాష్ట్రం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిం చారు. గ్రామంలోని మసీదులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి పండుగ సంబరాల్లో పాల్గొనగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రవక్త ఇబ్రహీం త్యాగస్ఫూర్తికి ప్రతీకగా బక్రీద్ వేడుకలు



**సిరికొండ, మే 28 (జనంసాక్షి) :**

సిరికొండ మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పండుగను జరుపుకున్నారు.

ఈద్‌గాహ్ వద్ద ప్రత్యేక నమాజులు నిర్వహించి ప్రవక్త ఇబ్రహీం త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. దేశం, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అల్లాను ప్రార్థించారు.పెద్ద వాల్గొట్ గ్రామంలోని ఈద్గా వద్ద పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి పండుగ సంబరాల్లో పాల్గొనగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా జామెతుల్లా మండల అధ్యక్షులు లియకత్ అలీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్ దర్గాలో భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా(బక్రీద్)పండుగ వేడుకలు

## దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్..



**జమ్మికుంట, మే 28 (జనంసాక్షి):** ఇస్లామియ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదో రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా దీన్నే బక్రీద్ పండుగ అని అంటారని బిజిగిరిషరీఫ్ దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ జమ్మికుంట మండలం బిజిగీర్ షరీఫ్ గ్రామంలో గురువారం రోజు ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లిం ప్రజలు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారన్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్ధనలు చేశారన్నారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమాన్ హాష్మి ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారన్నారు. అనంతరం మౌలానా నౌమాన్ హాష్మి ప్రసంగిస్తూ ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహోన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించు కున్నదని ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి వుంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని, కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని ముగ్ధుడైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడు అదే ఖుర్బాని,ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు, ఒక భాగం బంధుమిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలి కాబట్టి మనం పండుగ పరమార్ధాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి,సమీర్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్,కార్యదర్శి జమాల్ అష్రాఫ్,సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,సభ్యులు: ఇమ్రాన్ హుస్సేన్,ఇర్ఫాన్,సర్వర్,తాజ్,ఆజం, అజ్మత్,అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసరాల నుంచి మొబైల్ పార్ట్ వరకు అంతా నకిలీ మాయం



**ముస్తాబాద్ మే 28 (జనంసాక్షి)** ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి, మండల కేంద్రంలో కోట్లలో పన్నులేని అక్రమ వ్యాపారం, ఇతర రాష్ట్రాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా సరుకులు ఎగుమతి దిగుమతి, అవసరాల నుంచి మొబైల్ పార్ట్ వరకు అంతా నకిలీ మాయం తనిఖీలు మర్చిపోయిన విజిలెన్స్ పోలీసు అధికారులు , మామూళ్లకే పరిమితమవుతున్న వాణిజ్యపనుల శాఖ అధికారులు, మండలంలో జోరుగా జీరో దందా బిల్లులు పన్నులు లేని జీరో మాల్ అక్రమ వ్యాపారం యదేచ్ఛగా చక్కగా సాగుతున్న ప్రభుత్వం జీఎస్టీ ఆదాయానికి భారీ గండి కొడుతుంది నిత్యవసరాల . సిగరెట్ , మొబైల్, వాహనాల విడిభాగాల వరకు రోజుకు సుమారు వేల రూపాయలు పైగా జీరో బిజినెస్ జరుగుతున్నట్లు ఆరోపణలు మహారాష్ట్ర ,కర్ణాటక తమిళనాడు, రాజస్థాన్, గుజరాత్, రాష్ట్రాల నుండి రాత్రివేళలో గుట్టు చప్పుడు కాకుండా దిగుమతి అవుతున్న సరుకులు దుకాణదారులకు వినియోగదారులకు కేవలం తెల్లక్కాగితలపై చిట్టీలు విక్రయిస్తున్నారు ఆరోపణలు , ఈ దందాలో ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నాసిరకం నకిలీ వస్తువుల మార్కెట్లో వస్తుండడంతో సామాన్య వినియోగదారులు దారుణంగా మోసపోతున్నారు, వాణిజ్య పనుల శాఖ, విజిలెన్స్ పోలీస్ శాఖ, మామూలు మత్తులో పడి తనిఖీలు పూర్తిగా గాలి వదిలేశారని విమర్శలు వినిపిస్తున్నాయి . ఇప్పటికైనా ఉన్నంత అధికారులు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలతో దాడులు నిర్వహించి. జీరో మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు



**ముస్తాబాద్ మే 28 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో ఎస్సీ కాలనీలో సుంచు శ్రీలత ఇల్లు గాలివానకు ఇల్లు కూలింది ఇంట్లో ఉన్న సామాను పూర్తిగా పనికి రాకుండా అయ్యింది. బియ్యము సరుకులు మట్టిలో కలిసిపోయినయ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బాధితురాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# ఈడీ దాడులు రాజకీయ కక్షసాధింపే

## సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి

**కరీంనగర్, మే 28, ( జనంసాక్షి)** కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం తమ జేబు సంస్థలుగా ఉపయోగిస్తూ ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటోందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ఆరోపించారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇంటిపై ఈడీ దాడులను ఖండిస్తూ సిపిఎం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఐ, ఈడీ, ఐటీ, ఎన్నికల కమిషన్ వంటి కేంద్ర సంస్థలను బీజేపీ రాజకీయ ప్రత్యర్థులపై దుర్వినియోగం చేస్తోందన్నారు. మనీలాండరింగ్ ఆరోపణల పేరుతో విజయన్ కుటుంబాన్ని టార్గెట్ చేశారని విమర్శించారు. విజయన్ కుమార్తెకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు సంబంధించిన కేసులో ఇప్పటికే ఆరోపణలను ఖండించారని, విజయన్‌కు ప్రత్యక్ష సంబంధం లేదని న్యాయస్థానాలు స్పష్టం చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిట్ల ముకుందరెడ్డి, జి బీమా సాహెబ్, ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఆర్థిక సాయం

**ముస్తాబాద్ మే 28 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్క ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మధ్యతరగతి వాళ్లకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మండలానికి దాదాపుగా 04చెక్కులు వచ్చాయి దీని ద్వారా 1 లక్ష 50వేల రూపాయల వరకు పేద మధ్యతరగతి వారు లబ్ధి పొందారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చేర్మెన్ కొండం రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు అన్నం శ్రీధర్ మిడిదొడ్డి భాను,రంజాని నరేష్,తలారి నర్సయ్య, శీల ప్రశాంత్,గోవర్ధన్ నాయక్ మామిడ్ల అంజయ్య , పుల్లూరి రవి బండారి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో కాలువ మరమ్మత్తు పనులను ప్రారంభించిన సర్పంచ్ మాధరి శ్రీనివాస్



**గన్నేరువరం, మే 28 (జనంసాక్షి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గన్నేరువరం మండలంలోని మాదాపూర్ కెనాల్ లో కాలువ మరమ్మత్తు పనులను గురువారం గ్రామ సర్పంచ్ మాధరి శ్రీనివాస్ ప్రారంభించారు. మాదాపూర్ గ్రామంలోని డి 9 ఎల్1 కెనాల్ లో పేరుకుపోయిన చెత్తా చెదారం, పూడిక మట్టి తీతను తీసి గ్రామ రైతులకు సాగు నీటి సౌకర్యం మెరుగుపడే విధంగా పనులను చేపట్టాలని సర్పంచ్ మాదరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కూలీలు కొలతల ప్రకారం నిర్వహించి అత్యధిక వేతనం పొందాలని సూచించారు, పని జరిగే ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ మేటుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్లెం అనిత, అధిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జాతరకు వెలుతున్నారా ఐతే జాగ్రత్త ఎస్సై అశోక్ కుమార్




**ఇల్లంతకుంట మే 28(జనంసాక్షి )** ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో ప్రసిద్ధ చెందిన ఎల్లమ్మ జాతర మహోత్సవం భాగంగా నిర్వహించే సాంప్రదాయ బండ్ల ప్రదీక్షణ కార్యక్రమంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధ లతో పాల్గొనాలని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ కుమార్ ప్రజల సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పవిత్రమైన బండ్ల ప్రదీక్షణ ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ఎవరైనా మద్యం సేవించి పాలుగోంటే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. జాతర పరసరాల్లో శాంతి భద్రతలకు విఘతం కలగకుండా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడపుతు, అల్లర్లు సృష్టిస్తూ పట్టుబడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 1000 మంది మహిళా కళాకారులతో ఆధ్యాత్మిక భజన కార్యక్రమం ప్రారంభం



**కరీంనగర్, మే 28, (జనంసాక్షి):** సకల కళల సాంస్కృతిక సంఘం, ప్రవీణ్ సల్వాజీ మ్యూజికల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ రికార్డు లక్ష్యంగా 1000 మంది మహిళా భజన కళాకారులతో ఆధ్యాత్మిక భజన ప్రదర్శన కార్యక్రమం గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. మహిళా కళాకారుల భజనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించగా, పెద్ద సంఖ్యలో భక్తులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లిలో విషాదం: పంట కొయ్యల మంటల్లో రైతు మృతి



**ఇల్లంతకుంట, మే 28 (జనంసాక్షి):** ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన రైతు ఎలుక నారాయణ (60) బుధవారం విషాదకరంగా మృతి చెందారు. వరి కోత అనంతరం పొలంలోని కొయ్యలకు నిప్పంటించే సమయంలో ఎండ తీవ్రతకు మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. దట్టమైన పొగ కమ్ముకోవడంతో దారి తెలియక ఊపిరాడక ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.